

కోర్సు పూర్తి కాగానే ఉపాధి

-వర్సిటీ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు
- హాస్టల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు - వర్సిటీ అభివృద్ధికి ప్రణాళిక
-ప్రజాశక్తితో ఆర్‌యు విసి వెంకట బసవరావు ముఖాముఖి



ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

'రాయలసీమ విశ్వవిద్యాలయంలో కోర్సు పూర్తి కాగానే విద్యార్థి ఉపాధి అవకాశాలు పొందేలా చర్యలు తీసుకుంటున్నాం. వర్సిటీ భూములు అన్యాక్రాంతం కాకుండా చూస్తున్నాం. హాస్టల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం. కొత్తకోర్సులు ప్రవేశపెడుతున్నాం. అధ్యాపకుల కొరత ఉన్నా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. యూనివర్సిటీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం.' అని ఆర్‌యు వైస్ ఛాన్సలర్ వెంకట బసవరావు అన్నారు. విసి వెంకట బసవరావు ప్రజాశక్తి ముఖాముఖిలో యూనివర్సిటీ అభివృద్ధికి సంబంధించిన అంశాలను వివరించారు.

రాయలసీమ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

విసి: యూనివర్సిటీలో అనేక సమస్యలు నెలకొన్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నాం. నాన్ టీచింగ్ ఉద్యోగులకు సంబంధించిన జీతాలు కొంతమందివే సిఎఫ్ఎంఎస్ ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. మిగిలిన కొంతమంది జీతాలను వర్సిటీనే చెల్లిస్తుంది. అక్కడక్కడ కొన్ని సమస్యలు ఉన్నాయి. వాటన్నిటినీ ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు దృష్టి పెడుతున్నాం..

యూనివర్సిటీలో అనేక టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి? విద్యార్థులకు మెరుగైన బోధన ఎలా సాధ్యం.

విసి: యూనివర్సిటీలో దాదాపుగా 113 పోస్టులు ఉన్నాయి. అందులో 16 ప్రొఫెసర్ పోస్టులు, 29 అసోసియేట్ ప్రొఫెసర్, 68 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు వర్సిటీకి శాంక్షన్ అయ్యాయి. ఇందులో కేవలం ఏడుగురు మాత్రమే రెగ్యులర్ ప్రొఫెసర్లు ఉన్నారు. ఇందులో 49 మంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. ఈ పోస్టులన్నీ భర్తీకి గతంలో ఉన్నత విద్యా మండలి నోటిఫికేషన్ కూడా ఇచ్చింది. కొన్ని అనివార్య కారణాల రీత్యా నోటిఫికేషన్ నిలిచిపోయింది. విద్యార్థులకు ఏ మాత్రం ఇబ్బంది లేకుండా మెరుగైన విద్యాబోధన అందించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నాం.

యూనివర్సిటీకి సంబంధించిన భూములు పెద్ద ఎత్తున ఆక్రమణకు గురయ్యాయి? భూముల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

విసి: ఇప్పటికే యూనివర్సిటీకి సంబంధించిన భూమి ఆక్రమణకు గురైనట్లు తమ దృష్టికి వచ్చింది. ఇటీవల కాలంలో రెవెన్యూ అధికారుల సమక్షంలో భూములన్నిటినీ సర్వే చేయించాం. అందులో వర్సిటీ భూములను గుర్తించి ఎక్కడ ఉన్నాయో వాటిని పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటాం. ఎవరైనా ఈ భూములను ఆక్రమిస్తే కఠినంగా వ్యవహరిస్తున్నారు.

యూనివర్సిటీ పరిధిలో ఉన్న బిఇడి కళాశాలలకు అఫిలి యేషన్ గుర్తింపు జారీలో నిబంధనలు పాటించడం లేదని ఆరోపణలు ఉన్నాయి?

విసి: వర్సిటీ పరిధిలో ఉన్న బిఇడి కళాశాలలకు అఫిలి యేషన్ జారీ చేసేందుకు ప్రత్యేక కమిటీ బృందం కళాశాలలను పరిశీలించిన అనంతరమే జారీ చేస్తాం. ఇప్పటికే దాదాపుగా 48 కళాశాలలకు కమిటీ బృందం పరిశీలన చేసి గుర్తింపుకు సిఫార్సుల అబ్బాయి. పూర్తిస్థాయి పారదర్శకంగానే నిబంధనలు పాటిస్తూనే ఆఫిలియేషన్ గుర్తింపు ఇస్తున్నాం.

యూనివర్సిటీ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

విసి: యూనివర్సిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం. ఇప్పటినుండి వర్సిటీలో పీజీ ఎగ్జామ్స్ ఆన్‌లైన్ ద్వారా మూల్యాంకనం నిర్వహించేందుకు చర్యలు చేపట్టాం. డిగ్రీలో కొత్తగా బిఎస్‌సి కంప్యూటర్ సైన్స్ బికాం కంప్యూటర్ అప్లికేషన్స్, బిఎస్‌సి హార్టికల్చర్, ఎంఎస్‌సి ఫుడ్ అండ్ సైన్స్ న్యూట్రిషన్ కోర్సులను ప్రవేశపెట్టాం. బిటెక్ కళాశాలలో రెండు కొత్తగా ల్యాబ్‌లను ఏర్పాటు చేశాం. ఇటీవల కాలంలో రెండు సంస్థలతో ఒప్పందం చేసుకున్నాం. కిన్ఫోసిస్ , జి. పుల్లారెడ్డి డెంటల్ కళాశాలతో వర్సిటీ అవగాహన ఒప్పందం చేసుకుంది. విద్యార్థులకు నూతన ఆవిష్కరణలతో కూడిన విద్యాబోధన అందించేందుకు అధ్యాపకులకు కూడా సెమినార్లు ఇతర కార్యక్రమాల నిర్వహణకు ఆర్థిక సాయం కూడా చేస్తున్నాం.



మెడికల్ కాలేజీని ప్రభుత్వమే నిర్వహించాలి

- ఆదోనిలో సిపిఎం రాస్తారోకో

ప్రజాశక్తి-ఆదోని

అధికారంలోకి వస్తే పేదలకు మెరుగైన వైద్యం అందిస్తామని అసంపూర్తిగా ఉన్న మెడికల్ కళాశాలను పూర్తి చేస్తామని చెప్పిన పాలకులు మాట మార్చారని సిపిఎం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదోనిలో మెడికల్ కాలేజీని ప్రభుత్వం నిర్వహించాలి, పిపిపి పేరుతో మెడికల్ కాలేజీలు ప్రైవేటు వారికి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, కార్యదర్శి కార్యవర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, వెంకటేషులు తెలిపారు సిపిఎం ఆధ్వర్యంలో ఆదోని ఆర్ట్స్, అండ్ సైన్స్ కాలేజ్ దగ్గర రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌస్ దేశాయ్, వెంకటేశులు, పిఎస్ రాధాకృష్ణ మాట్లాడారు మెడికల్ కళాశాల పూర్తి అయితేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా పేదలకు మెరుగైన వైద్యం లభ్యమవుతుందన్నారు. 70 శాతం నిర్మాణం జరిగిన మెడికల్ కాలేజీ భవనాలను పూర్తి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఉందని అన్నారు. మెడికల్ కాలేజ్ నిర్మాణాన్ని, నిర్వహణను ప్రయివేటు వ్యక్తులకు అప్పగిస్తే పేదలకు ఉచిత వైద్యం దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు యూజర్ చార్జీల పేరుతో వసూళ్లకు పాల్పడి పేదలకు వైద్యం దూరం చేసే విధంగా వ్యవహరించారని గుర్తు చేశారు. ఉచిత వైద్యం కనుమరుగై వైద్యం యూజర్ చార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపారన్నారు. పి పిపి పేరుతో ప్రభుత్వ వైద్యాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే పాత తరహాలో యూజర్ చార్జీలను వసూలు చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు. ఆదోని జిల్లా కోసం పోరాడే నాయకులు మెడికల్ కళాశాల గురించి కూడా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్, హనుమంతు, లక్ష్మన్న, లింగన్న, గోవిందు, బాలకృష్ణ, తిక్కన్న, రంగారెడ్డి, మల్లయ్య, ఆదోని పట్టణ, మండల నాయకులు గోపాల్,తిప్పన్న, వీరేష్, వెంకటేష్, వీరారెడ్డి, రామాంజనేయులు, బాష, వీరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ కాలేజ్ వద్ద రాస్తారోకో చేస్తున్న సిపిఎం నాయకులు

27, 28న సిఐటియు జిల్లా మహాసభ

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఈనెల 27,28 తేదీలలో కర్నూలులో జరిగే సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు కార్మికులను కోరారు. ఆదివారం కర్నూలు కార్మిక కర్షక భవన్‌లో సిఐటియు కర్నూలు మండలం మూడో మహాసభ మండల అధ్యక్షులు ఉసేనయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఎండి. అంజిబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటుపరం చేస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నాయని అన్నారు. ఒకపక్క నిరుద్యోగం పెరిగిపోతుంటే మరోపక్క ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం చేయడం ఆందోళన కలిగిస్తుందన్నారు, ఈనెల 27,28 తేదీలలో కర్నూలులో నిర్వహించే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. అనంతరం కర్నూలు మండలం నూతన అధ్యక్ష కార్యదర్శులుగా భీసన్న, హుస్సేనయ్యను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మస్తాన్, చెన్నయ్య, ఏసన్న, సహాయ కార్యదర్శిగా నాగేశ్వరి, తిమ్మప్ప, రమీజాబీలతో పాటు మరో 9 మందిని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

క్వార్టర్స్‌లో అనధికారికంగా ఉన్న వారిని ఖాళీ చేయిస్తాం

ప్రజాశక్తి- కర్నూల్ కార్పొరేషన్

కర్నూలు నగరంలో 123 ఎకరాల స్థలంలో ఉన్న ఎబిసి క్వార్టర్లలో అనధికారికంగా నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయిస్తామని ఆర్‌అండ్‌బి, ఎస్ఇ మహేశ్వర్ రెడ్డి ప్రజాశక్తికి చెప్పారు. అనధికారికంగా క్వార్టర్లలో ఉన్న వారికి ఇప్పటికే నోటీసులు జారీ చేశామని, ఈ నెల 7 లోపు ఖాళీ చేయాలని దండోరా కూడా వేయిస్తున్నామన్నారు. అప్పటికీ ఖాళీ చేయకపోతే ఈనెల 8 నుండి ఖాళీ చేయని వారందరినీ ఖాళీ చేయిస్తామని అన్నారు. మొత్తం ఎబిసి క్వార్టర్లలో 963 క్వార్టర్లు ఉన్నాయని, అందు 367 క్వార్టర్లలో అధికారికంగా నివాసం ఉంటున్నారని , 490 క్వార్టర్లలో అనధికారికంగా నివాసం చేస్తున్నారని, 96 భవనాలు శిథిలావస్థకు చేరి పడిపోయాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆర్‌అండ్‌బి శాఖ ద్వారా ఉల్చాల గ్రామం వద్ద కల్వర్టు నిర్మాణం చేస్తున్నాం. నాణ్యతలేని పనులు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆర్ అండ్ బి పనులు చేసేందుకు ఒక పద్ధతి అనేది ఉంటుంది. ఆ పద్ధతి ప్రకారంగా పనులు చేస్తుంటాం. మాపై క్వాలిటీ కంట్రోల్ అధికారులు కూడా ఉంటారు. వారు పనుల నాణ్యతను చెక్ చేసిన తర్వాతనే కాంట్రాక్టర్కు బిల్లులు చెల్లింపులు చేయడం జరుగుతుందన్నారు. ఒకవేళ నాసిక పనులు చేసినట్లు వారి పరిశీలనలో తేలినట్లయితే కాంట్రాక్టర్ మళ్ళీ ఆ పనిని చేయాల్సి ఉంటుందని అన్నారు. అంతవరకు అతనికి బిల్లులు ఇచ్చామన్నారు. ప్రస్తుతం వర్షాకాలంలో రోడ్లపై పడ్డ గుంతలు మాత్రమే పూడుస్తున్నామని తెలిపారు.

ఉల్లి రైతులకు అండగా ఉంటాం

- క్వింటాలు రూ 1200 మద్దతు ధర ఇస్తాం
- రైతులు ఆందోళన చెందొద్దు : కలెక్టర్ పి.రంజిత్ బాషా

ఉల్లి రైతులు ఆందోళన చెందనవసరం లేదని, మార్కెట్ యార్డుకు వచ్చిన ఉల్లిని కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉల్లి క్వింటాలుకు రూ.1200ల మద్దతు ధర ఇస్తుందని తెలిపారు. ఆదివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. (వార్త మెయిన్‌లో..)



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

ఎక్కడి సమస్యలు అక్కడే..

- సిఎం, మంత్రుల ఆదేశాలకు స్పందన కరువు
- పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగర ప్రజల సమస్యలపై పట్టణ పౌరసంక్షేమ సంఘం మున్సిపల్ కమిషనర్‌ను మొదలుకొని కలెక్టర్ వరకు ఎన్ని అర్జీలు ఇచ్చినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని కర్నూలు కాలనీల ప్రతినిధులు ఎస్.గఫూర్, ఎస్.మోహన్, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, ఎ.ఆంజనేయులు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం స్థానికులతో కలిసి అశోక నగర్, వెంకటరమణ కాలనీ, ప్రేమనగర్‌లలో పర్యటించారు. ప్రేమనగర్, మమతా నగర్ కూడలిలో 60 అడుగుల రోడ్డు మధ్యలో మోరీ (కల్వర్టు)పై పడ్డ గుంత చుట్టూ బండరాళ్లు పెట్టి ఎర్రబట్టతో ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారు. వీటికి తోడుగా ప్రవేట్ టెలికాం వారు కేబుల్ కోసం రోడ్లను తవ్వి అలాగే వదిలి వేస్తున్నారు. దీనితోప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానికులు మాట్లాడుతూ రోడ్డు మధ్యలో గుంతపడి దానిపై ఇనుప మూత లేక వర్షం వస్తే గుంతలు కనిపించక అనేకమంది స్కూల్ పిల్లలు, వృద్ధులు కింద పడ్డారని తెలిపారు. పిపిఎస్ఎస్ నాయకులు మాట్లాడుతూ నగరపాల సంస్థ, ఆర్‌అండ్‌బి , జాతీయ రహదారుల కిరువైపులా ఉన్న సర్వీసు గుంతలు పడ్డ రోడ్లను మరమ్మతులు చేయాలని అర్జీలు ఇచ్చిన ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల కన్నా హీనంగా నగరంలో రోడ్లు తయారయ్యాయని విమర్శించారు. నాసిరకం పనులు చేసి ప్రజాధనాన్ని నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంతలు పడ్డ రోడ్లను మరమ్మతులు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి మున్సిపల్ మంత్రి ఆదేశాలు ఇచ్చిన స్పందించే వారే కరువయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని వ్యవస్థల సంబంధిత ఇంజనీర్లు పత్రికల్లో సమస్యలు రాకుండా మేనేజ్ చేసుకుంటున్నారా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని గుంతలు పడ్డ మున్సిపల్, ఆర్‌అండ్‌బి, హైవే రోడ్లను మరమ్మతులు చేయించాలని కోరారు. ఈ పర్యటనలో ఎండి.యూనూస్, ఎ.వెంకటేశ్వర్లు, కె. శ్రీనివాసులు, షేక్ .అన్వర్‌బాష, టి.పురుషోత్తంరెడ్డి, ఎస్.ఉజేర్ అహ్మద్, సివి.వర్మ తదితరులు పాల్గొన్నారు.



తవ్వి అలాగే వదిలేసిన గుంతను పరిశీలిస్తున్న నాయకులు



లెక్కల మాస్టారు ఈశ్వరయ్యను సన్మానిస్తున్న అతిథులు

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు మూల స్తంభం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు మూలస్తంభం లాంటివారని లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం కర్నూలు నగరంలోని స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించారు. రాయపాటి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా డిస్టిక్ గవర్నర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశ అభ్యున్నతికి గురువు వెన్నెముక లాంటి వారిన్నారు. కెవిసుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత డాక్టర్ కెవి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏ సమాజమైనా అభివృద్ధి పథంలో నడవాలంటే అది గురువు ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నందికొట్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) కు చెందిన గణిత ఉపాధ్యాయుడు డి.ఈశ్వరయ్య తోపాటు పరిమళాదేవి, వెంకటేశ్వర్లు ,జబీన్ అత్తర్, విజయశేఖర్ ,నాగస్వామి నాయక్ ,అన్వర్‌హుస్సేన్, ఖాజాబీ తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి మహబూబ్‌బాష, ఎమ్మిగనూర్ సబ్ ట్రెజరీ ఆఫీసర్ రఘునందన్, సిఐ రాజ ప్రభాకర్, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, రిటైర్డ్ హెడ్మాస్టర్ విక్టర్ ఇమ్మానియేల్, శ్రీనివాస ప్రసాద్, మురళీకృష్ణ, వీరేంద్ర కుమార్ , కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పిబివి సుబ్బయ్య

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

జనసేన పార్టీ నాయకులు పిబివి సుబ్బయ్యని కూటమి ప్రభుత్వం ఎపి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించింది. దీంతో ఆదివారం పాణ్యం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డిని ఉమ్మడి జిల్లా టిడిపి సీనియర్ నేత నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డిని పిబివి సుబ్బయ్య మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు చింతాసురేష్ బాబు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, జనసేన పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి దంపతులను సన్మానిస్తున్న పిబివి సుబ్బయ్య

సామాజిక అనుభవాల సారమే కళలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

సామాజిక అనుభవాల సారమే కళలు అని క్లస్టర్ యూనివర్సిటీ డీన్, ప్రముఖ రచయిత డాక్టర్ అక్తర్ భాను, ఆర్థికవేత్త మన్సూర్ రెహ్మన్, లలిత కళా సమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య, నాట్యాచార్యులు నారాయణ, బుద్దిస్టు సొసైటీ జిల్లా అధ్యక్షులు చిరంజీవి అన్నారు. నాట్యరత్న హెచ్ వెంకటస్వామి సంస్మరణ సభను పురస్కరించుకొని ఆదివారం కర్నూలు టీజీవి కళాక్షేత్రంలో వివిధ సాంస్కృతిక నృత్య పోటీలను నిర్వహించారు. పడక సీను రంగస్థలం నాటకాన్ని సిద్దయ్య దుర్యోధనుడు, బి.కృష్ణమూర్తి శ్రీకృష్ణుడు. నాయుడు అర్జునుని పాత్రలను ధరించారు. పాత్రధారులు అభినయం పద్యాలు ప్రేక్షకులను ఆద్యంతం అలరించాయి. జూనియర్ నృత్య సాంస్కృతిక పోటీలు బాలికలకు నిర్వహించారు. బాలికలు నృత్యం, ఆహారం అభినయం కనువిందు చేసింది. ఈ పోటీల్లో శ్రీవల్లి ప్రథమ బహుమతి, కావ్య ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాకారులను అభిమానులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సామాజిక పరిస్థితులకు కలలు దర్పణం పడతాయన్నారు. కర్నూలు జిల్లా కళారంగంలో ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. కలలకు ప్రభుత్వం పెద్దపీటవేయాలని కోరారు. తెలుగు తొలి పదం 'నాగబు' గా చరిత్రలో ఉందని అంతకంటే మునుపే 3000 ఏళ్ల క్రితమే కర్నూలు ఉమ్మడి జిల్లా ఓర్వకల్లు మండలంలోని కన్నమడకలలో అందక లోకం అన్న పదం తొలి పదంగా గుర్తించారన్నారు. కార్యక్రమంలో పలువురు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



ధుర్యోధనుడి పాత్ర దారుడు సిద్ధయ్యను సన్మానిస్తున్న మన్సూర్ రెహ్మాన్, పత్తి ఓబులయ్య తదితరులు

వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా సిద్దారెడ్డి రేణుక

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

వైసిపి కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలిగా డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుకను రాష్ట్ర పార్టీ నియమించింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు కర్నూలు అసెంబ్లీ ఇంచార్జి ఎస్‌వి మోహన్‌రెడ్డిని, రాష్ట్ర మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌వి విజయ మనోహరిని, వైసిపి కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్‌వి దంపతులను పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారితో మాట్లాడుతూ పార్టీలో కష్టపడే కార్యకర్తలకు పదవులు వస్తాయి. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్‌వి మోహన్‌రెడ్డి సూచించారు.




ఎస్‌వి దంపతులను సన్మానిస్తున్న సిద్ధారెడ్డి రేణుక

15 నుండి 19 వరకు యుటిఎఫ్ రణభేరి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : ఈనెల 15 నుండి 19 వరకు ఉద్యోగ, ఉపాధ్యాయ ఆర్థిక సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ రణభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యుఆర్ఎ రవికుమార్, జి. నవీన్ పాటి పేర్కొన్నారు. ఆదివారం యుటిఎఫ్ కర్నూలు జిల్లా కార్యాలయంలో రణభేరి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ చేశారు. నిర్వహించారు. రవికుమార్, నవీన్‌పాటి మాట్లాడుతూ ఈనెల 15 నుండి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా జాతాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 15 నుండి కర్నూలులో జాతా ప్రారంభమవుతుందన్నారు. కర్నూలు నుండి ప్రారంభమై కోడుమూరు ఎమ్మిగనూరు పత్తికొండ వరకు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలనికోరారు. జిల్లా సహాధ్యక్షులు హేమంత్ కుమార్, జిల్లాఆర్థిక కార్యదర్శి యెహోషువ, జిల్లా కార్యదర్శులు తిమ్మన్న,ఇబ్రహీం, జిల్లా నాయకులు సోమన్న నరసయ్య పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు



మద్దతు తెలియజేస్తున్న జి.పుల్లయ్య

సంజీవయ్య జిల్లాగా మార్పునకు మద్దతు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య జిల్లాగా మార్పునకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య ప్రకటించారు. ఆదివారం ఆయనను దామోదరం సంజీవయ్య సాధన సమితి నేతలు నక్కల మిట్ట శ్రీనివాసులు డి.రామ శేషయ్య, జెవి కృష్ణయ్య, దామోదరం రాధాకృష్ణ పరికల రంగస్వామి తదితరులు కలిసి విన్నవించారు. సంజీవయ్యలాంటి మహనీయుడని భావితరాలకు తెలియజేసేలా పేరు మార్చాలి అనడం అభినందనీయమన్నారు.

9న అన్నదాత పోరు

- పోస్టర్లు విడుదల చేసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ వైసిపి మాజీ ఎమ్మెల్యే స్వగృహంనందు వైసిపి నాయకులు , కార్యకర్తలు సెప్టెంబర్ 9న అన్నదాత పోరు పోస్టర్లను విడుదల చేశారు. వైసిపి నాయకులు, ఎంపిపి దాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ఈరోజు రైతులకు యూరియా , ఎరువులు దొరక్క, పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర దొరక్క రాష్ట్రమంతా అన్నదాతలు అల్లాడిపోతున్నారన్నారు. ఈనెల 9న అన్నదాత పోరు కార్యక్రమాన్ని అందరూ కలిసికట్టుగా జయప్రదం చేయాలన్నారు. పత్తికొండ వైసిపి నాయకులు సోమశేఖర్, మండల కన్వీనర్స్ కారం నాగరాజు, దూదేకొండ సర్పంచి రహిమాన్ బనిగేని శ్రీనివాసులు, నాగరాజు యాదవ్ మైనార్టీ నాయకులు షాబ్జినూరుబాషా, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా వ్యాప్తంగా ఆటో డ్రైవర్ల ఆందోళన

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

జిల్లా వ్యాప్త ఆందోళనలో ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆటో కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్. రాధాకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించడం వల్ల ఆటోలు నడుపుతున్న ఆటో డ్రైవర్లు కుటుంబ పోషణ కష్టంగా ఉంటున్నదని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న వాహన మిత్ర వెంటనే విడుదల చేయాలని ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోతున్న ప్రతి ఆటో డ్రైవర్ కి సంవత్సరానికి రూ.30 వేల ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో సోమవారం జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం, అన్ని మండల కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొని ధర్నాలను జయప్రదం చేయాలన్నారు.

వొకేషనల్ ప్రిన్సిపల్ లెక్చరర్స్‌కు అవార్డులు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

'సర్వే పల్లి రాధాకృష్ణన్ మెమోరియల్ ఎక్సలెన్సీ' అవార్డు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సెల్ ఇండియా గ్లోబల్ సంస్థ సబ్ నుండి ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నాగ స్వామినాయక్ ఇతర లెక్చరర్స్ అవార్డ్స్ ఆదివారం అందుకున్నారు. కళాశాల లెక్చరర్స్ రామకృష్ణ, విజయశేఖర్, మల్లికార్జున, జబీన్‌అక్తర్, సుజాత, సోమేష్‌సర్వే పల్లి రాధాకృష్ణన్ మెమోరియల్ ఎక్సలెన్సీ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల టీచింగ్ , నాన్ టీచింగ్ సిబ్బంది అవార్డు అందుకున్న అధ్యాపకులను అభినందించారు.

ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ లో కర్నూలు సిటీ బిల్డర్స్ ,ఎఫ్ఎం క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి అనేకమంది విచ్చేసి ఉచిత వైద్య పరీక్షలు పొందడమే కాకుండా మందులను కూడా తీసుకున్నారు. ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించినట్లు ప్రముఖ ఎమర్జెన్సీ విభాగం వైద్యులు డాక్టర్ ఎఫ్ఎం నసీరుద్దీన్ అహ్మద్ పేర్కొన్నారు. ఉచితంగా ఇసిజి, బిపి, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు. ఇతర పరీక్షలపై డిస్కౌంట్ కూడా ఇచ్చినట్లు పేర్కొన్నారు. తమ క్లినిక్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వైద్యులు డాక్టర్ ఎండి షోయబ్ డాక్టర్ ఎఫ్ఎం సైదులు రోగులకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. కర్నూల్ సిటీ బిల్డర్స్ నిర్వాహకులు జియా రాంభూపాల్ రెడ్డి, గోశాల కమిటీ మాజీ మెంబర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.



ప్రజలను పరీక్షిస్తున్న వైద్యులు

ఆదోని అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదాం

ఎమ్మెల్సీ బిటి నాయుడు

ప్రజాశక్తి- ఆదోని

ఆదోనిని అన్ని విధాల ప్రగతి పథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్సీ బిటి నాయుడు కోరారు. ఆదివారం ఆదోని పట్టణంలోని మర్చంట్ క్లబ్ శత దినోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే పార్థసారథి ,ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి, డిఎస్పి హేమలత హాజరయ్యారు. అంతకుముందు క్లబ్బులో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్యే వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి టెన్నిస్ ఆడి ఉత్సాహపరిచారు. బిటి నాయుడు మాట్లాడుతూ సామాజిక సేవలో మర్చంట్ క్లబ్ పయనించడం అభినందనీయమన్నారు. ప్రణాళిక బద్ధంగా ఆదోని అభివృద్ధి చేసుకునేందుకు కంకణం కట్టుకున్నామన్నారు ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడారు. ఆదోని జిల్లాగా రూరల్ ప్రాంతాన్ని నాలుగు మండలాలుగా ఏర్పడే వరకు కలిసికట్టుగా పోరాడదామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ ఆదోనిలో సేవా గుణం కలిగిన వారికి కొదవలేదని వారి సహకారంతో సామాజిక సేవ కార్యక్రమాలు ముమ్మరం




మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బిటి నాయుడు

చేయాలని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ మాట్లాడుతూ ఆదోని అభివృద్ధికి కావలసిన సహకారం వ్యాపారులు ఉద్యోగులు అందిస్తారని అధికారంలో ఉన్నవారు నిష్పక్షపాతంగా వ్యవహరించి ముందుకు నడపాలని కోరారు. అనంతరం రీడింగ్ రూమును ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మల్లికార్జున దేవిశెట్టి ప్రకాష్ శ్రీకాంత్ రెడ్డి నాగరాజు తదితరులు ఉన్నారు.

9న అన్నదాత పోరు : ఎమ్మెల్యే విరుపాక్షి

ప్రజాశక్తి - ఆలూరు : ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులకు మద్దతుగా ఈ నెల 9న అన్నదాత పోరు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి తెలిపారు. ఆలూరు ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ ఆవరణలో వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఆదివారం గోడ పత్రికను విడుదల చేసి మాట్లాడారు. రైతు ప్రభుత్వం అంటూ చెప్పుకొనే కూటమి ప్రభుత్వం సక్రమంగా రైతులకు ఎరువులు అందించకుండా పక్కదారి పట్టిస్తూ సొమ్ము చేసుకుంటుందని విమర్శించారు. అభివృద్ధి పేరిట రైతుల నుండి బలవంతంగా సారవంతమైన భూములను లాగేసుకొంటున్న కూటమి ప్రభు త్వానికి రైతులు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు కిట్టు, గోవర్ధన్, శీనప్ప, ఈరన్న, మల్లికార్జున, వీరేష్, అశోక్, నాగేంద్ర, వెంకటేష్ పాల్గొన్నారు.


పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి

డప్పుకళాకారులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి

- ఎపి డికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఆనంద్ బాబు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

డప్పు కళాకారులకు పింఛన్ సౌకర్యం కల్పించేందుకు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని, డప్పు కళాకారులకు డబ్బు, గజ్జెలు, డ్రెస్స్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి. ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి బి.కరుణాకర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు కెవిపిఎస్ కార్యాలయంలో ఆదివారం ఎపిడికెఎస్ మండల ఉపాధ్యక్షులు తిమ్మన్న అధ్యక్షతన డప్పు కళాకారుల మండల కమిటీ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ డప్పుకళాకారుల పింఛన్ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ప్రారంభించాలని, దరఖాస్తు చేసుకునేందుకు 45ఏళ్లకు తగ్గించడంతోపాటు, పింఛన్ రూ. 7 వేలకు పెంచాలన్నారు.డప్పు కళాకారులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, బస్సు, రైలు వంటి ప్రయాణాల్లో 50 శాతం రాయితీ కల్పించాలని, డప్పు కళాకారులు ఆత్మగౌరవంగా బతికేందుకు మూడు సెంట్ల స్థలం ఇచ్చి ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేపట్టాలని, రెండు ఎకరాల వ్యవసాయ సాగు భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఎమ్మిగనూరు ఏపీ డికెఎస్ మండల కమిటీ ఏకగ్రీవం

డబ్బు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి కరుణాకర్ ఆధ్వర్యంలో గోనెగండ్ల మండలం డప్పు కళాకారుల నూతన కమిటీని ఏకగ్రీవంగా


-మాట్లాడుతున్న ఎపి డికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఆనంద్ బాబు

ఎన్నుకున్నారు. గోనెగండ్ల మండల ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులుగా వనవాసి పురుషోత్తం, ఏనుగు బాల ఆనంద్, మండల ఉపాధ్యక్షులుగా మల్కాపురం దేవరాజు, సోగునూరు ప్రసాదు, పెసల దీన్నె ఏసన్న, సహాయ కార్యదర్శులు కూలూరు దావీదు, సొగనూరు రాజు, మల్కాపురం చార్లెస్, కోశాధికారిగా స్వాగనూరు తిమ్మన్నలను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా దేవదానం, ఆర్లప్ప, ఎర్రి, నరసింహులు, హనుమన్న డేవిడ్ ఆదాం జయప్పలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో కేజీబీఎస్ మండల కార్యదర్శి రాజా రమేష్, కెవిపిఎస్ మండల అధ్యక్షులు చిన్నప్ప, కెవిపిఎస్ నాయకులు రాముడు, గంగప్పలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన 20 మంది డప్పు కళాకారులు పాల్గొన్నారు.

అంటువ్యాధులను పారద్రోలుదాం

ఎస్ఐ ఎపి శ్రీనివాసులు

ప్రజాశక్తి-చిప్పగిరి

మనమందరం కూడా మన ఇంటి చుట్టూ పరిసరాలను ఎలా శుభ్రం చేసుకుంటామో అదే మాదిరిగా దేవాలయాల చుట్టూ ప్రాంగణాలు కూడా వీధిలో ఉన్న ప్రజలంతా ఒకరికొకరు కలిసి పరిశుభ్రత చేసుకోవాలని ఎస్ఐ ఎపి శ్రీనివాసులు ప్రజలను కోరారు. ఆదివారం మండల కేంద్రమైన చిప్పగిరి చెన్నకేశవస్వామి దేవాలయం చుట్టూ ఎన్నో రోజులుగా తీరుకుపోయిన చెత్తాచెదారం, ఉండు మట్టి పూర్తి అధ్వానంగా మారి దుర్వాసన రావడంతో ఆ విషయం ఎస్ఐ ఎపి శ్రీనివాసులు దృష్టికి రావడంతో వెంటనే అక్కడికి వెళ్లి పరిసరాలు అంతా స్వయంగా పర్యవేక్షించారు. తమ సిబ్బందితో ఆ దేవాలయం చుట్టూ ఉన్న వారితో కలిసి పరిసరాలను బురదమట్టిని స్వయంగా తొలగించి శుభ్రం చేశారు. ఎస్ఐ పారపట్టి క్లీన్ చేయడంతో ఆ కాలనీలో ఉన్న ప్రజలు కూడా



తమ వంతు పరిసరాలను క్లీన్ చేశారు. ఎస్ఐ సేవా దృక్పథం చూసి ప్రజలందరూ కూడా మంచి పనులకు ముందుంటారని, ఇలాంటి అధికారులు మనకు ఎప్పుడూ కూడా అందుబాటులో ఉండాలని కోరుకుంటున్నామని ప్రజలు తెలిపారు. ఇకనుంచి దేవాలయాల చుట్టూ చెత్తాచెదారం వేసిన వారిపై చర్యలు తీసుకుంటామని, దేవాలయం చుట్టూ ఉన్న ప్రజలను హెచ్చరించారు. ట్రైనింగ్ ఎస్ఐ రాజు కుళ్లాయప్ప పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

విధులకు డుమ్మా కొడుతున్న విహెచ్ఎ

నమోదు కాని ఈ క్రాప్ బుకింగ్ - రైతులకు తప్పని తిప్పలు

ప్రజాశక్తి-ఆస్పరి

గ్రామాలలో అందుబాటులో ఉండి రైతుల కు సేవలు అందించాల్సిన విహెచ్ఎ షేక్ షానవాజ్ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మండల కేంద్రమైన ఆస్పరి సచివాలయంలో పని చేస్తున్న విహెచ్ఎ సక్రమంగా కార్యాలయానికి రావడం లేదు. రోజులో ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు వెళ్తాడో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ క్రాప్ చేసుకొని ఇకెవైసి చేసుకుంటేనే రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం అందుతుంది. ఈ క్రాప్ బుకింగ్ అవశ్యకత ఎంతగానో ఉన్నందున రైతులు బుక్ చేసుకునేందుకు రైతు భరోసా చుట్టూ తిరగాల్సి వస్తోంది. గత నెలలో ఎడతెరిపిలేని వర్షాలు కురవడం వల్ల సాగుచేసిన ప్రతి కంది, ఉల్లి దెబ్బతింది. రైతులు ఈ పంటను బుకింగ్ చేసుకుంటే ప్రభుత్వం నుంచి నష్టం పరిహారం అందుతుందనే ఆశతో ఉన్నారు. అన్నదాతలు సాగుచేసిన పంటలను నమోదు చేయాల్సిన అధికారి



అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత 15 రోజుల నుండి తిరుగుతున్నా అధికారి అందుబాటులో లేక పోవడంతో రైతుల అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధికారి రావడం లేదు: శాంతప్ప రైతు ఆస్పరి



గత 15 రోజుల నుండి పంట ఈ క్రాప్ బుకింగ్ చేయించు కోవడానికి రైతు భరోసా కేంద్రం చుట్టూ తిరుగుతున్నా అధికారి అందుబాటులో లేడు. ఫోన్ చేసినా లిఫ్ట్ చేయడం లేదు. ఎవరికి చెప్పాలో తెలియడం లేదు. ఉన్నతాధికారులు అయినపై చర్యలు తీసుకోవాలి

అందుబాటులో లేని విహెచ్ఎపై చర్యలు

రంగస్వామి రైతు సంఘం మండల కార్యదర్శి



రైతులు సాగు చేసిన పంటలను ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేయని ఆస్పరి విహెచ్ఎ షేక్ షానవాజ్ పై చర్యలు తీసుకోవాలి. గత 15 రోజుల నుండి రైతులు ఆర్‌బికె కేంద్రం చుట్టూ పంట నమోదు కోసం తిరుగుతున్న పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. విధులకు రాణి అధికారిని తొలగించి ఇన్‌ఛార్జి అధికారిని నియమించాలి. లేని పక్షంలో రైతులను సమీకరించి రైతు భరోసా కేంద్రంవద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

హోటళ్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు వద్దు

ప్రజాశక్తి-ఆదోని

రోజు రోజుకు నిత్యావసర సరుకుల ధరలు పెరగడం వల్ల హోటళ్ల నిర్వహణ ఇబ్బందిగా ఉన్న తరుణంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లు అమర్చి మరింత భారం మోపడం ప్రభుత్వానికి తగదని హోటళ్ల అసోసియేషన్ నాయకులు అభ్యంతరం తెలిపారు .ఆదివారం ఆదోని పట్టణంలోని ద్వారక మీటింగ్ హాలులో ఆదోని హోటల్ అసోసియేషన్ నాయకుల సమావేశం అసోసియేషన్ కార్యదర్శి టి వీరేష్ నాయకత్వంలో జరిగింది సమావేశం కు నియోజకవర్గ అధ్యక్షులు బసన్ గౌడ్ అతిథులుగా గౌరవ సలహాదారుల విట్టా రమేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్లు విధానాన్ని అమలు చేస్తున్న సంగతి తెలుసు అన్నారు.ముందుగా వ్యాపార సంస్థల కు ఇప్పటికే 50 శాతం స్మార్ట్ మీటర్లు రాష్ట్రవ్యాప్తంగా అమర్చి నట్లు అధికారులు చెబుతున్నారన్నారు. ఈ మీటర్ల వల్ల గతంలో ఒక చిన్న స్థాయి హోటల్ కు నెలవారీ విద్యుత్ బిల్ వెయ్యి రూపాయలు వచ్చేదని తెలిపారు స్మార్ట్ మీటర్ విధానం వల్ల రూ 2000 నుండి 3000 రూపాయలు బిల్ వస్తుందన్నారు. ఇలా చిన్న హోటల్ నుండి స్టార్ హోటల్ వరకు అందరిపై అధిక ఆర్థిక భారం పడుతుందని తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించామన్నారు బిజినెస్ రుణం కొరకు చిన్న వ్యాపారులు ఇన్కమ్ టాక్స్ చేయించుకోవడం


హోటల్ అసోసియేషన్ నాయకులు

జరిగిందని దీనివల్ల క్రింది స్థాయి హోటల్స్ ఇతర చిన్న వ్యాపారస్తులు (పేదలు) ప్రభుత్వం నుండి పొందే సంక్షేమ పథకాలు ఫీజు రియంబర్స్మెంట్ కోల్పోతున్నారన్నారు యువగళం పాదయాత్ర లో హోటల్,చిన్న వ్యాపారులకు అండగా ఉంటామని ఇచ్చిన హామీని లోకేష్ నిలబెట్టుకోవాలని కోరారు. ఈనెల 10, 11 వ తేదీన విజయనగరంలో జరుగు ఆంధ్ర ప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ సర్వసభ సమావేశంలో స్మార్ట్ మీటర్ల కు వ్యతిరేకంగా తీర్మానం చేస్తామన్నారు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నా హోటల్స్ రంగాన్ని పరిశ్రమ హోదా కల్పించి ఈ రంగానికి చేయూత నివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో ఆదోని హోటల్స్ అసోసియేషన్ కోశాధికారి ప్రవీణ్, వి. శ్రీనివాసరావు , సోమశేఖర్ ,సి వీరేష్ వున్నారు


ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

-సమాజ శ్రేయస్సుకు విద్యార్థులను తీర్చిదిద్దాలి

-సిపిఐ రాష్ట్ర నాయకులు పి. రామచంద్రయ్య

ప్రజాశక్తి-పత్తికొండ

ఉపాధ్యాయులు సమాజ శ్రేయస్సుకు పాటుపడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య అన్నారు. ఆదివారం పత్తికొండ శాంతి టాలెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రాష్ట్ర, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను ఎస్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా పి.రామచంద్రయ్య, ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి టికె.జనార్ధన, రాష్ట్ర కౌన్సిలర్స్ కొత్తపల్లి సత్యనారాయణ, కుంపటి నారాయణ, రాష్ట్ర పురపాలక కన్వీనర్ వీరచంద్ర యాదవ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డిలు హాజరై వారు మాట్లాడారు. రామచంద్రయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ శ్రేయస్సులో విద్యార్థులను భాగస్వామ్యం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న రామయంద్రయ్య

చేస్తూ ఆర్థికంగా ఎదిగేలా కృషి చేయాలని సూచించారు. ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి టికె.జనార్ధన, రాష్ట్ర కౌన్సిలర్ కొత్తపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయులపై బోధనేతర భారం పడేవిధంగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వినుత, కళ్యాణి కుమారి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు మారుతి, చంద్ర మోహన్‌లను ఎస్‌టియు మండల శాఖ,స్నేహితులు, బంధుమిత్రులు, శాంతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఎస్‌టియు మండల అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బలరాముడు, ఎస్‌టియు నాయకులు, సిపిఐ మండల కార్యదర్శి కారుమంచి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్‌బాబు

ఆదోనిలో 15న కెవిపిఎస్ సదస్సు

ప్రజాశక్తి-ఆదోని

కర్నూలు జిల్లా ఆదోని రెవిన్యూ డివిజన్‌లో దళితుల పట్ల చూపుతున్న కులవివక్ష, అంటరానితనం, జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాడాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్ బాబు తెలిపారు. ఆదివారం పట్టణంలోనే ఓ ఫంక్షన్ హాల్ లో కెవిపిఎస్ మండల కార్యదర్శి తిక్కప్ప అధ్యక్షతన నాయకుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆదోని ఎన్‌జిఒ హాల్లో జిల్లా స్థాయి సదస్సు ఈనెల 15న నిర్వహిస్తున్నామని తెలిపారు. 75 సంవత్సరాల రాజ్యాంగం అమలు అనంతరం కూడా నేటికీ రాజ్యాంగపు హక్కులను దళితులకు అమలు చేయడంలో పాలకవర్గాలతో పాటు అధికారులు పూర్తిగా విఫల మయ్యారన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించాల్సిన బాధ్యత తమది కాదన్నట్లు పాలకులు వ్యవహరిస్తున్నారన్నారు. వాటిపై సామాజిక తరగతుల్లో మరింత చైతన్యం కల్పించి ఉద్యమించేందుకు జిల్లాస్థాయి సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. సదస్సుకు దళితులతో పాటు అంటరాని తనాన్ని నిర్మూలించాలనుకునే ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పిఎస్. గోపాల్, జిల్లా సహాయ కార్యదర్శి చిన్న మారయ్య, జిల్లా కమిటి సభ్యులు వీరేష్, మండల ఉపాధ్యక్షులు పరమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


కుట్టుమిషన్లు అందిస్తున్న బొజ్జమ్మ

కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-దేవనకొండ : మండలంలోని బంటుపల్లి గ్రామానికి చెందిన మహిళలకు 50శాతం సబ్సిడీతో సుమారు 70 కుట్టు మిషన్లను అక్షిత స్వచ్ఛంద సంస్థ ద్వారా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధికి చెందాలని కోరుకుంటూ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన అక్షితఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి ఉచ్చీరప్ప, మహేష్, స్వామి, రంగడు, ఉమేష్, వీరయ్య, దొరస్వామి వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వంవిఫలం

- 9న ఆదోని ఆర్‌డిఒ ఆఫీసు ఎదుట శాంతియుతంగా ఆందోళన

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

రైతు సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలం తినిందని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ ఎంపి బుట్టా రేణుక కొన్నారు. ఆదివారం పట్టణంలోని వైసిపి కార్యాలయం వద్ద కార్యకర్తలతో అన్నదాత పోరు గోడపత్రికలను ఆవిష్కరించారు.ఆమె మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం రైతు సమస్యలపై మొద్దునిద్రపోతుందని, అన్నదాతలపట్ల నిర్లక్ష్యంతో ఉన్న ఈ ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకు ఈనెల 9న ఆదోని ఆర్‌డిఒ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేస్తామని అన్నారు. రైతులకు యూరియాను కూడా అందించలేని ఒక అసమర్థ పాలనను చూస్తున్నాం. కృత్రిమ కొరత సృష్టించి, బ్లాక్ మార్కెట్ దందాతో


పోస్టర్‌ను విడుదల చేస్తున్న బుట్టారేణుక

కూటమి నేతలు రూ.కోట్లు దండుకుం టున్నారు. దుర్మార్గమైన ఈ ప్రభుత్వం మెడలు వంచి, రైతులకు న్యాయం జరిగే వరకు వైసిపి పోరాడుతుందన్నారు. రైతు సమస్యల విషయంలో మొద్దునిద్రపోతున్న ప్రభుత్వాన్ని మేలుకొలుపే వరకు వదిలిపెట్టేది లేదని అని అన్నారు. వైసిపి నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - ఆదోని : విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకోవడం ఆనందదాయకమని ఎమ్మెల్సీ వై శివరామీ రెడ్డి తెలిపారు. ఆదివారం మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ హై స్కూల్ 1973-74 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించుకున్నారు. ముందుగా చదువు నేర్పిన గురువులు దస్తగిరి, శ్రీనివాసరావు, నాగరాజు ప్రస్తుత హెచ్ఎం ఫయాజుద్దీనులను పూలమాల శాలువాతో



సన్మానం చేశారు. కార్యక్రమానికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్సీ శివరామీ రెడ్డి హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు సిపిఎం సీనియర్ నాయకులు రామాంజనేయులు, రెహమాన్ మాట్లాడారు. ఏ స్థాయిలో ఉన్న చిన్ననాటి గురువులను, మిత్రులను మరవొద్దన్నారు. ఆనాటి జ్ఞాపకాలు స్మరించుకుంటూ ఒకరికొకరు పలకరించు కుంటూ యోగక్షేమాలు తెలు సుకొని ఆనందంగా గడిపారు. కార్య క్రమంలో పూర్వ విద్యార్థులు గోవిందు, ఎల్లప్ప, బాలాజీ, వర్మ, ఎస్తేరమ్మ, హనుమంతమ్మ, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

13న ఎమ్మిగనూరులో దళితుల సమ్మేళనం

ఎమ్మిగనూరు పట్టణంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులు మంజూరు, ఎమ్మిగనూరు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం మేరకు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహాన్ని నెల కొల్పాలన్న డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 13న ఎమ్మిగనూరు పట్టణంలో కుర్ణి కళ్యాణ మండపంలో దళితుల సమ్మేళన సభను వందలాది మందితో నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.దేవ సహాయం, డాక్టర్ బిఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్నలు తెలిపారు. వారు ఆదివారం ఎమ్మిగనూరు కెవిపిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. డిమాండ్ల సాధన కోసం దళిత, గిరిజనులు పార్టీలకతీతంగా ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో అణ గారిన వర్గాలకు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్. అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ లు రెండు కళ్ళు లాంటి వాళ్ళు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు జి. ఆనంద్, చైతన్యమాదిగ, గంజహళ్లి


మాట్లాడుతున్న దేవసహాయం

మహదేవ్‌మాదిగ, దళిత రచయితల సంఘం(ద.ర.సం) వ్యవస్థాపకులు ఆరెకంటి భాస్కర్, బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు రుద్రాక్షల బజారి, సంకుల మహాలింగప్ప, రుద్రాక్షల దస్తగిరి, ఆంధ్రప్రదేశ్ తాలూకా మాల మహానాడు అధ్యక్షులు కెఎం.ఉసేనప్ప, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నాయకులు కదిరికోట వెస్లీ సునీల్, రోజా ఆర్ట్స్ ఉసేని, టీచర్ ఎరుకల కృష్ణ, ఎల్ఐసి ఏ.వో. పరిగెల భాస్కర్, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.రాజు, కెవిపిఎస్ నాయకులు గోనెగండ్ల కరుణాకర్, సప్పోగు తిమ్మన్న, సుమాల అంతోని, కలుగొట్ల మాల రాజా రమేష్, సుమాల మెకానిక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మూతపడ్డ కెనరా బ్యాంక్ ఎటిఎం

- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

-అవస్థలు పడుతున్న ఎటిఎం దారులు

ప్రజాశక్తి -చిప్పగిరి

ఎనీటైం ఎమర్జెన్సీ మనీ, (ఎటిఎం) మండల కేంద్రం అయినా చిప్పగిరిలో మూతపడి నెలరోజులు కావస్తున్న సంబంధిత బ్యాంకు అధికారులు పట్టించుకోవడంలేదని ఎటిఎం ఖాతాదారులు, మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. చిప్పగిరికి వివిధ గ్రామాల నుంచి వివిధ పనులపై, వ్యాపారాలపై, ప్రజలు ఎటిఎం వద్దకు వచ్చి డబ్బులు డ్రా చేయుటకు చూడగా, ఎటిఎం బంద్ ఉండడంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఇదెక్కడి ఎటిఎంరా... బాబు ఎప్పుడు చూసినా మూతపడి ఉంటాది... అనేవారే ఎక్కువ . 24 గంటలు ఎమర్జెన్సీ మనీ కింద ప్రభుత్వం చిప్పగిరి సిండికేట్ బ్యాంకు (కెనరా బ్యాంకు) ముందు ఎటిఎం ఏర్పాటు చేయగా నెల రోజుల పైబడి మూత పడి ఉండటం ఏమిటని ప్రశ్నించారు. సంబంధిత కెనరా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకొని ఎటిఎం తెరుచుకునే విధంగా చూడాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ప్రజలు ఆగ్రహానికి గురై ఆందోళన చెందుతున్నారు. ఎటిఎం కేంద్రం మూసేయడానికి ఎందుకు ఏర్పాటు చేయాలని ప్రజలు ప్రశ్నించారు. చిప్పగిరి మండలంలో 12 గ్రామపంచాయితీలు, 16 గ్రామాల్లో ఉండగా, చిప్పగిరి మండల కేంద్రం కావడంతో, వైద్య ఆరోగ్య పనుల పైన, విద్యార్థులు, పొదుపు సంబంధించిన మహిళలు, వివిధ రకాల పనుల పైన, వ్యాపారస్తులు, రైతులు తదితర పనుల పైన వచ్చి చిప్పగిరిలో కెనరా బ్యాంకు ఎటిఎం ఉంది కదా అని చూస్తే ఎల్లప్పుడూ మూతపడి ఉండడంతో ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజలను రైతులను విద్యార్థులను వ్యాపారస్తులను తదితరులను దృష్టిలో ఉంచుకొని ఎటిఎంను తెరుచుకునే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎప్పుడూ ఎటిఎం కేంద్రం మూతపడుతుంది

సురేష్ బంటన హాల్ గ్రామం

అవసరం ఏర్పడి తొందరగా చిప్పగిరికి వెళ్లి ఎటిఎం కేంద్రంలో డబ్బులు డ్రా చేసుకుందామని వస్తే ఎప్పుడు కూడా నిరాశ ఎదురవుతుందని బంటనహాల్ గ్రామానికి చెందిన సురేష్ తెలిపారు. అవసరానికి ఎటిఎం కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. చిప్పగిరిలో నెల రోజులుగా ఎటిఎం కేంద్రం మూతపడి ఉంది. దయచేసి ఖాతాదారణ దృష్టిలో పెట్టుకొని కెనరా బ్యాంక్ అధికారులు ఎటిఎంను పనిచేసేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

IN THE COURT OF THE Hon'ble DISTRICT JUDGE, ANANTHAPURAMU

I.A.NO::71/2025 in A.S NO: /2025

Between:

Badige Moorthy **...Petitioner/Appellant**

And

K. Thippeswamy and others

...Respondants/ Respondants

Notice to the Respondant NO:5&9

R5: B.Raghavendra Chary S/o Late Janardhana Chary,Residing at H.No.13/239, Santhapeta Street, Adhoni Town, Kurnool District.

R9:Yasodamma S/o Pampapathi Achary, aged about 49 years, Indian, Hindu, R/o Near Revamma Temple, Vaddu Village & Post, Sanduru Taluk, Bellary District, Karnataka State.

పై నెంబరు కేసులో Respondent's అయిన మీ హాజరు నిమిత్తము 15-09-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(By Order of Court)

R.Rama Kumar, KV. Ramana Reddy, K.Nagaraju, G.C. Prakash,

Advocates, Ananthapuram.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం. 59/2024

బోయ తలారి రామక్రిష్ణుడు. ...వాది

-వర్సెస్-

బి.సి.యం.పుల్లయ్య. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

బి.సి.యం.పుల్లయ్య
తండ్రి చిన్నమద్దయ్య,
ఇంటి నెం.87-1400-13-2,
ధనలక్ష్మి నగర్, కర్నూలు సిటి.

పై నంబరు దావాలోవాది, ప్రతివాది నుండి దావా మొత్తము రూ. 44,72,000/-,ముందు వడ్డి,కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 24-9-2025 తేది పగలు 10.30 గంటలకు మీరుకాని మీ తరపున అడ్వకేటు ద్వారా గాని పై కోర్టులో హజరె పై కోర్టులో హజ్రై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేని యెడల సదరు దావా నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు

వాయిదా : 24-9-2025

కె.సి.రాముడు,

యనమల శ్రీనివాసులు,

వాది పరం అడ్వకేట్లు, కర్నూలు.